క్లుప్తంగా

వైభవంగా ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ఠోత్సవాలు



స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్, పాలక మండలి సభ్యులు

బేతంచెర్ల: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం శివార్లో వెలసిన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ఠోత్సవాలను ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ రామ చంద్రుడు, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం కల్యాణ పురం రాజేష్ భట్టర్ అయ్యవారి బృందం, ఆలయ వేదపండితులు జ్వాలా చక్రవర్తి, కల్యాణ చక్రవర్తి భగవత్ పుణ్యాహం, మానోన్మాన ప్రమాన శాంతి హోమం తదితర పూజలు నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బేతంచెర్ల: పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని వైద్యురాలు ప్రియాంక రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని గౌరిపేటలోని అర్బన్ హెల్త్‌సెంటర్‌లో జాతీయ మలేరియా నివారణ మాసోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని ప్రియాకరెడ్డి సూచించారు.

కొలిమిగుండ్ల ఏఓగా ప్రసాదరెడ్డి

కొలిమిగుండ్ల: సాధారణ బదిలీల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఏఓగా ప్రసాదరెడ్డిని ఉన్నతాధికారులు నియమించారు. గురువారం ప్రసాదరెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. కొలిమిగుండ్ల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పని చేసిన సుబ్బరాజుకు ఉన్నతాధికారులు ఇటీవలఎంపీడీఓగా పదోన్నతి కల్పించడంతోపాటు కర్నూలు జిల్లా కౌతాళం మండలానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో నంద్యాల ఎంపీడీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాదరెడ్డిని నియమించారు. ఎంపీడీఓ సుబ్బరాజు మంగళవారం ఇక్కడి నుంచి రిలీవ్ అయ్యారు.

అందుబాటులో మెరుగైన వైద్యం



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

కోవెలకుంట్ల: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని రేవనూరు పీహెచ్‌సీ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మండలంలోని బిజనవేములలో బీపీ, షుగర్, జ్వరం, దగ్గు, జలుబు, తదితర రోగాలతో బాధపడుతున్న వారికి డాక్టర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు వీరభద్రుడు, గిరిజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



వడ్డెర సంఘం సభ్యులకు నగదు అందజేస్తున్న దృశ్యం

బనగానపల్లెరూరల్: మండలంలోని పలుకూరు గ్రామం వడ్డెపేట కాలనీలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బేతంచర్ల పట్టణానికి చెందిన గౌరువెంకటరామిరెడ్డి రూ.75 వేలు విరాళాన్ని దాత తరపున విజయుడు మంగళవారం వడ్డెర సంఘం సభ్యులకు అందజేశారు. గ్రామంలోని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి స్వగృహంలో సభ్యులకు నగదు ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకారం అందజేస్తున్న గుండం శేషిరెడ్డి తోపాటు దాత గౌరువెంకటరామిరెడ్డి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి విరాళం



ఈఓకు నగదు అందజేస్తున్న దాత నందిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి

బనగానపల్లెరూరల్: మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి కోవెలకుంట్ల మండలం కలుగోట్లకు చెందిన నందిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి లక్ష్మీదేవి దంపతులు రూ.71వేలు విరాళంగా అందజేశారు. మంగళవారం ఆలయ కార్య నిర్వాహణాధికారి రామానుజన్‌కు నగదు అందజేశారు. దాతను ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



రూ.9 కోట్లతో నిర్మించిన బనగానపల్లె- ఆకుమళ్ల రహదారి



రూ.34 కోట్లతో నిర్మించిన కాలేనాయక్‌తాండ రోడ్డు

గ్రామీణ రహదారులకు మహర్దశ

బనగానపల్లె: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరువతో బనగానపల్లె నియోజకవర్గంలో ఏళ్లతరబడి కనీసం మరమ్మతులకు నోచుకోని రోడ్లు నేడు మెరుస్తున్నాయి. బనగానపల్లె నుంచి తమ్మడపల్లి, నిలువుగండ్ల, శివవరం మీదుగా ఆకుమళ్ల వరకు రూ.9 కోట్లతో 18 కిలో మీటర్ల పొడవున బీటీ రోడ్డును నిర్మించారు. గతంలో రహదారి సమస్యతో ఎన్నో ఇబ్బందులుపడిన ఈ గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని పీబీజీ రోడ్డు నుంచి క్రిష్టగిరి మీదుగా చెర్లోకొత్తూరు వరకు రూ.34లక్షలతో రెండు కిలోమీటర్లు నిర్మించిన రోడ్డు కళకళలాడుతుంది. అదేవిధంగా పీబీజీ రోడ్డు నుంచి కాలేనాయక్‌తాండ వరకు రూ.34లక్షలతో రెండు కిలోమీటర్ల మేర నిర్మించడంతో ప్రజలకు రహదారి కష్టాలు తీరాయి. ఏళ్లతరబడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడిన ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : సీఎం సహాయ నిధి 18వ విడతలో భాగంగా 11 మంది లబ్ధిదారులకు రూ.18.23లక్షల చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అందజేశారు. ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 883 మంది లబ్ధిదారులకు రూ.5.9 కోట్ల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేసిన ఈ సహాయన్ని లబ్ధిదారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బడిఈడు పిల్లలతో పనులు చేయించొద్దు



ర్యాలీని ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి తంగమని

డోన్ : బడిఈడు పిల్లలను పనుల్లో పెట్టుకవడం చట్టవిరుద్ధమని, శిక్షార్హులు అవుతారని డోన్ సీనియర్ సివిల్ జడ్జి తంగమని హెచ్చరించారు. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా సీడీపీఓ షంషాద్‌బేగం ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ర్యాలీని సబ్‌కోర్టు వద్ద జడ్జి తంగమని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక సమాజంలో నేటికీ 14 ఏళ్ల నిండని బాల, బాలికలతో చాలామంది ఇళ్లు, హోటళ్లు, షాపులు, పరిశ్రమలలో వెట్టిచాకిరీ చేయించడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగభూషణంరెడ్డి, నరసింహులు, శివరామక్రిష్ణ, ఎస్‌టి అరుణ్, వేణుగోపాల్, పులిదామోధర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పరమేశ్వరి, పద్మ, తిప్పమ్మ, అరుణ, శకుంతలతో పాటు అంగన్‌వాడి కార్యకర్తలు,న్యాయవాదులు పెద్దసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతులు సమకూర్చండి



జగనన్న విద్యా కానుక కిట్లను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈఓ సుధాకర్ రెడ్డి

అవుకు: పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చాలని డిప్యూటీ డీఈఓ సుధాకర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రం అవుకులో జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను ఆయన తనిఖీ చేశారు. డిప్యూటీ డీఈఓ మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభంలోపే జేవికే కిట్లను సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లతో సమావేశం నిర్వహించారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కూడా ప్రభుత్వం సరఫరా చేసే నోట్ పుస్తకాలను అందించాలని ఆదేశించారు. ఈ మేరకు ఆన్‌లైన్‌లో 5శాతం అమౌంట్‌ను చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరగుతున్న పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షను పరిశీలించారు. సందర్శించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్ రావు, హెచ్ఎం సత్యనారాయణ రాజు, సీఆర్‌పీలు శ్రీను, రామ్మోహన్, ఓబులేసు పాల్గొన్నారు.

పాఠశాలల ప్రారంభం రోజే విద్యాకానుక

కొలిమిగుండ్ల: పాఠశాలల పున:ప్రారంభం రోజే జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు డోన్ డిప్యూటీ డీఈఓ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాలలోని పుస్తకాల స్టోరేజీ పాయింట్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం,టై,బెల్ట్ తదితర వస్తువులన్నీ పాఠశాలలకు చేర్చుతున్నామన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలను తనిఖీ చేశారు. పరీక్షల తీరును చీఫ్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు సోమశేఖర్, పీరాసాహెబ్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



బీమా సొమ్ము అందజేస్తున్న ఉపసర్పంచ్ జీసీఆర్

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సంతపేటకు చెందిన మృతురాలి కుటుంబానికి మంగళవారం వైఎస్సార్ బీమా సొమ్ము అందజేశారు. కాలనీకి చెందిన పూల మోహరూన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. తక్షణ సాయంగా ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రూ. 10 వేలను మృతురాలి కుమార్తె హసీనాకు అందజేశారు. మిగిలిన రూ. 90 వేలు నామినీ ఖాతాలో జమ అవుతాయని ఉపసర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండవ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రోషిరెడ్డి, వలంటీర్ రేష్మా తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా ఊట ధ్వంసం



సారా ఊటను పారబోస్తున్న సెబ్ అధికారులు

అవుకు: మండల పరిధిలోని ఇస్రానాయక్ తండా గ్రామంలోని కొండల్లో మంగళవారం సారా ఊటను పోలీసులు ధ్వంసం చేశారు. కొండల్లో నాటుసారా తయారీ జరుగుతుందన్న సమాచారం మేరకు ఇంటిలిజెన్స్, నంద్యాల డీటీఎఫ్ టీమ్‌తో కలిసి దాడులు చేశామని సెబ్ ఎస్ఐ దౌలత్‌ఖాన్ తెలిపారు. దాడుల్లో డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన 300 లీటర్లు సారా ఊటను పారబోశామన్నారు. సారాఊట అదే గ్రామానికి చెందిన వరోత్య నాయక్‌గా గుర్తించి కేసు నమోదు చేసినట్లు సెబ్ ఎస్ఐ తెలిపారు.

సంక్షిప్తం

రోడ్డు ప్రమాదంలో నేపాల్ వ్యక్తికి గాయాలు

డోన్ టౌన్: పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారి దొరపల్లె రైల్వే బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని నేపాల్‌కు చెందిన వ్యక్తికి గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు స్ఫూర్తి సేవా సమితి సభ్యులు క్షతగాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుడు డోన్‌కు ఎందుకు... ఎప్పుడు వచ్చాడు అనే విషయాలు తెలియాల్సి ఉంది. భాష సమస్య మూలంగా సమాచారం తెలియడం లేదని స్థానికులు తెలిపారు.

దాడి కేసు నమోదు

బనగానపల్లె : మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలో కర్నూలుకు చెందిన చింత శ్రీనివాసులు,తొగట వెంకటేశ్వర్లుపై దాడి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి మంగళవారం తెలిపారు. గ్రామంలో శ్రీ చౌడేశ్వరిదేవి చారిటబుల్ ట్రస్ట్ కమిటీ ఎన్నుకుంటుండగా చింత శ్రీనివాసులు, తొగట వెంకటేశ్వర్లు మద్యం సేవించి ట్రస్ట్ గదిలోకి ప్రవేశించి,కుర్చీలను ధ్వంసం చేశారన్నారు. అలాగే అడ్డుకోబోయిన వీరాంజనేయప్రసాద్‌పై వారిద్దరూ కర్రలతో దాడి చేసేందుకు ప్రయత్నించగా ట్రస్ట్ సభ్యులు అడ్డుకున్నారని తెలిపారు. కొత్త కమిటీ ఏర్పాటు చేస్తే మీ అంతుచూస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు బుడిగించుల నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

చంద్ర రాజేశ్వరరావును ఆదర్శంగా తీసుకోవాలి

డోన్ టౌన్: భూపోరాటాల యోధుడు చంద్ర రాజేశ్వరావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పులిశేఖర్ అన్నారు. చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక నక్కి రామన్న భవన్‌లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి నారాయణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగరత్నం, ఏఐవైఎఫ్ నాయకులు రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై డీఎంకు ఫిర్యాదు

డోన్ టౌన్: దురుసుగా వ్యవహరించిన ఆర్టీసీ డ్రైవర్‌పై డిపో మేనేజర్ శశిభూషణ్‌కు మంగళవారం ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. డోన్ డిపోకు చెందిన హైదరాబద్‌కు వెళ్లే హైటెక్ బస్సు బస్టాండ్‌నుంచి బయలుదేరుతుంది. టిమ్ సర్వీస్ నేపథ్యంలో డ్రైవరే ప్రయాణికులకు వద్దకు వెళ్లి టిక్కెట్ ఇవ్వాల్సి ఉంది. ఇందుకు విరుద్ధంగా బస్సు డ్రైవర్ టికెట్ తీసుకెళ్లాలని నిక్కచ్చితంగా చెప్పడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వేరే బస్సుకు రండి అంటూ డ్రైవర్ వాగ్వాదం చేశాడు. దీంతో ఆగ్రహించిన ప్రయాణికులు అక్కడే ఉన్న సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు సాధనగిరి రామకృష్ణారెడ్డితో కలిసి డీఎంకు ఫిర్యాదు చేశారు. డీఎం ఆదేశాల మేరకు కంట్రోలర్ సర్ది చెప్పడంతో బస్సు బయలుదేరింది.

అన్ని వర్గాలకు సముచిత స్థానం

బేతంచెర్ల: ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాల అమలుతోపాటు , అన్ని వర్గాలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ సభ్యులు మూర్తుజావలీ అన్నారు. మంగళవారం విజయవాడలోని ఉర్దూ అకాడమీ కార్యాలయంలో చైర్మన్ నదీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో మూర్తుజావలీ ఉర్దూ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సీఎం ఆదర్శ పాలన అందిస్తున్నారన్నారు. అనంతరం మూర్తుజావలీని సత్కరించారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

బనగానపల్లెరూరల్: గ్రామీణులకు విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రొగ్రాం ద్వారా మెరుగైన వైద్యసేలం దించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక పాదుపు భవనంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆశాడే సమావేశంలో డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్స్, జింక్ ట్యాబ్‌లెట్స్ పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సోహైల్‌బాబు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

సంజామల: విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈఓ డీఎస్ నాయక్ అన్నారు. నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన మండల పరిధిలోని ముక్కమల్ల ఎంపీయూపీ పాఠశాల 8వ తరగతి విద్యార్థి గోశాల మహేష్ బాబును మంగళవారం అభినందించారు. ప్రత్యేక శిక్షణ ఇచ్చిన హెచ్ఎం నాగరాజు ఉపాధ్యాయురాలు నాగ శైలజకు ఎంఈఓ అభినందనలు తెలిపారు. గోశాల మహేష్ బాబు చదువు పూర్తయ్యే వరకు తన వంతు సహకారం అందజేస్తానని హెచ్ఎం తెలిపారు.

ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలి

• ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



వైఎస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను నడుపుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చిత్రంలో ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బనగానపల్లె: రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలని, అప్పుడే సాగు సులుభం అవుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని పొదుపు భవనంలో మంగళవారం ఏఓ సుబ్బారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైఎస్సార్ యంత్ర సేవ పథకం, వైఎస్సార్ రైతుభరోసా, 2023 పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేతో పాటు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఏపీ ఐడీసీ చైర్మన్ కర్రగిరిజ హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రైతుభరోసా కేంద్రాల ఆధ్వర్యంలో గ్రూపుల ద్వారా 40శాతం సబ్సిడీపై ట్రాక్టర్లు మంజూరవుతున్నాయన్నారు. రైతు వాట 10శాతం ఉండగా బ్యాంక్ రుణం 50శాతం ఉంటుందని, బనగానపల్లె నియోజకవర్గానికి 58 ట్రాక్టర్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. 2018 సంవత్సరం ప్రధానమంత్రి ఫజల్‌బీమా పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.165 కోట్లు చెల్లించనందున రైతులకు బీమా సౌకర్యం లభించలేదన్నారు.ఆ మొత్తాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చెల్లించడంతో 590 కోట్ల బీమా మొత్తం లభించినట్లు ఎమ్మెల్యే కాటసాని పేర్కొన్నారు. నియోజకవర్గానికి మూడు సంవత్సరాల కాలంలో 11 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ లభించగా ఈ సంవత్సరం 1.90 కోట్లు వచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం వైఎస్సార్ యంత్ర సేవ పథకం, వైఎస్సార్ రైతు భరోసా పంటనష్టపరిహారం సంబంధించిన రూ.27 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే, ఎంపీ, జెడ్పీ చైర్మన్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు, నంద్యాల, కోవెలకుంట్ల ఏడీఏలు రాజశేఖర్, కృష్ణమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రహర్షవర్ధన్‌రెడ్డి, పులిప్రకాష్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పాపన్న, ఈశ్వర్‌నాయక్, సుబ్బారెడ్డి, కాటసాని రామకృష్ణారెడ్డి, హనుమంత రెడ్డి, బండిబ్రహ్మానందరెడ్డి, మోహన్‌బాబు, రామ్మోహన్‌రెడ్డి, తోటబుచ్చిరెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు ఆగలేదు
:ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండు సంవత్సరాలు వరుసగా కరోనా తాండవించినా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు ఆగాలేదని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలు కోసం రూ. 2.5 లక్షల కోట్లు అమలు పరచినట్లు ఎంపీ పేర్కొన్నారు. రాష్ట్రంలో 2004 వరకు అనావృష్టి పరిస్థితుల మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యంత్రి అయ్యాకా రైతులకు వ్యవసాయ మోటార్లపై విద్యుత్ మాఫీతో పాటు ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్ తదితర పథకాలు అమలు పరచి రైతు బాంధవుడుగా పేరుగాంచారని ఎంపీ వివరించారు.

రైతు పక్షపాతి ప్రభుత్వం
:జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీతో పాటు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. వైఎస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా సబ్సిడీ పై ట్రాక్టర్లు పంపిణీ రైతులకు ఎంతో ఉపయోకరమన్నారు. 2004లో వైఎస్సార్ ముఖ్యమంత్రి అయ్యాక అప్పటి నియోజవకర్గ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఎస్సార్‌బీసీ ద్వారా నీటిని విడుదల చేయించారని గుర్తు చేశారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లెరూరల్: అవుకు మండలం మర్రికుంట తాండ గ్రామం టీడీపీ చెందిన పది కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ లో చేరారు. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీకి చెందిన తొలిచానాయక్, మద్దిలేటి నాయక్, మంగునాయక్, రాజునాయక్, మధునాయక్, బాలునాయక్, గోవింద్‌నాయక్, నాగునాయక్ తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మర్రికుంటతాండ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రనాయక్, లక్ష్మానాయక్, రాముడు, రామాంజనేయులు, రాముడు నాయక్, కంబగిరి రాముడునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం జెడ్పీ గెస్ట్ హౌస్‌కు తరలింపు

డోన్ : మండల ప్రజాపరిషత్ నూతన భవనాన్ని నిర్మించేందుకు పాత భవనాన్ని కూల్చివేసే పనులను మంగళవారం ప్రారంభమయ్యాయి. 60 ఏళ్ల క్రితం నిర్మించిన సమితి కార్యాలయం భవనంలోనే మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత ఎంపీపీ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. భవనం మొత్తం శిథిలం కావడంతో నూతన భవనాన్ని నిర్మించేందుకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రూ.20లక్షలు మంజూరు చేశారు. ఇక నుంచి ఎంపీడీఓ కార్యాలయం కార్యకలాపాలన్నీ జెడ్పీ గెస్ట్ హౌస్ నుంచి సాగుతాయని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

భక్తుల అన్నదానానికి విరాళం

బేతంచెర్ల: పట్టణంలోని పూదోట ఆశ్రమంలో నిర్వహిస్తున్న అఖండ విష్ణు సహస్రనామ పారాయణంలో పాల్గొంటున్న భక్తులకు అన్నదానం నిర్వాహణకు దాతలు మంగళవారం విరాళం అందజేశారు. పట్టణానికి చెందిన మూల సుధాకర్‌రెడ్డి, డాక్టర్ నరసింహులు, బొల్లవరం రామసుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గుండా మహానందయ్య, కడుపుల శ్రీనివాసులు, బ్రహ్మయ్య విరాళంగా రూ. 42 వేల అందజేశారు. దాతలను పూదోట ఆశ్రమ నిర్వాహకులు సత్కరించారు.

వ్యక్తిపై దాడి

కోవెలకుంట్ల: మండలంలోని కంపమల్లలో ఓ వ్యక్తిపై దాడి జరిగింది. మంగళవారం ఎస్ఐ వెంకటరెడ్డి అందించిన సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన పుల్లయ్య, మరికొంత మంది ఇదే గ్రామానికి చెందిన మౌలాలి ఆటోలో ప్రతి రోజు కూలి పనులకు వెళ్తున్నారు. కొన్ని రోజుల క్రితం పుల్లయ్య సొంతంగా ఆటో కొనుగోలు చేసి కూలీలను తీసుకెళ్తున్నాడు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుని మౌలాలి కర్రతో దాడి చేయడంతో పుల్లయ్య తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బర్త్ సర్టిఫికెట్లు తీసుకువెళ్లండి

డోన్ టౌన్ : పెండింగ్ బర్త్ సర్టిఫికెట్లను సంబంధిత వ్యక్తులు తీసుకెళ్లాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ హనీఫ్, గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్యశిల్ప తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 01-05-2016 నుంచి 2023 మే నెలాకరు వరకు ప్రభుత్వ వైద్యశాలలో జన్మించిన శిశువులకు సంబంధించి కొందరు బర్త్ సర్టిఫికెట్లు తీసుకెళ్లలేదన్నారు. ఇప్పటికైన శిశువు రక్త సంబంధీకులు వచ్చి జనన ధ్రువీకరణ పత్రాలు తీసుకెళ్లాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



అతిసార వ్యాధి నిర్మూలన పోస్టర్లు విడుదల చేస్తున్న వైద్యాధికారిణి

ప్యాపిలి: సీజనల్ వ్యాధులు–నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారిణి వాణిశ్రీ అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం ఆశావర్కర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. అతిసార నిర్మూలన పోస్టర్లను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి ఉధ్రుత అతిసార నియంత్రణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు అతిసార వ్యాధి తీవ్రంగా ఉంటుందన్నారు. అతిసార వ్యాధి బారిన పడితే వెంటనే పీహెచ్‌సీలో సంప్రదించేలా తల్లిదండ్రులకు సూచనలు ఇవ్వాలన్నారు. ఈ నెల 26 నుంచి జూలై 16 వ తేదీ వరకు కుష్ఠు వ్యాధిపై సర్వే చేయాలని, వ్యాధిగ్రస్తులను గుర్తించి సమీప పీహెచ్‌సీకి రెఫర్ చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఆఫీసర్ గంగాధర్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, సిబ్బంది గంగాదేవి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

డోన్ టౌన్: పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకు చెందిన జానపద కళాకారులు శ్రీనివాసులు, పద్మజ, సుధాకర్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో పర్యావరణంపై జానపద కళా నాటకాలతో కళాకారులు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో కళాకారులు జానపద నాటాకాల ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహణ కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా కనీసం ఓ మొక్కను నాటి పరి రక్షించాలని పిలుపునిచ్చారు.

కమనీయం... వేంకటేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవం తిలకించేందుకు తరలివచ్చిన భక్తజనం

సంజామల: మండల పరిధిలోని నొస్సం గ్రామంలో వెలసిన శ్రీ బుగ్గ వేంకటేశ్వర స్వామి మహారథోత్సవం గురువారం కమనీయంగా సాగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి పోచ శీలా రెడ్డి, మల్కిరెడ్డి రఘురాంరెడ్డి తదితరులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వామివారికి పూజలు చేసి నైవేద్యం సమర్పించిన అనంతరం రథోత్సవం ప్రారంభమైంది. రథంపైకి అరటి, మామిడి పండ్లు విసురుతూ భక్తులు ముక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు మీకు జాము నుంచి ఆలయ అర్చకులు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేల తాళాలు, డప్పు వాయిద్యాలతో, కోలాటాల మధ్య రథోత్సవం కనులపండువగా సాగింది. కార్యక్రమంలో నాయకులు మల్కిరెడ్డి రామకృష్ణారెడ్డి, మల్కిరెడ్డి శివరామిరెడ్డి, సిద్దం రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సంతోష్, ఆలయ ధర్మకర్త పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు.